Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 26] AMARAVATI, WEDNESDAY, NOVEMBER 15, 2017.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 15th November, 2017.

### L. A. BILL No. 26 of 2017

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Municipalities (Amendment) Act, 2017. *Short title and commencement.*

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh Municipalities Act, 1965 (hereinafter referred to as the Principal Act), in section 184,- *Amendment of section 184. Act No. 6 of 1965.*

(1) in sub-section (1), for the word "council" wherever it occurs, the word "commissioner" shall be substituted.

(2) in sub-section (4),-

(a) in clause (ii) , for the word "council", the word "commissioner" shall be substituted.

(b) in clause (iv), in sub-clause (b), for the word "council", the word "commissioner" shall be substituted.

Amendment of section 185. 3. In the principal Act, in section 185,-

(1) in sub-section (3), for the word "council", the word "commissioner" shall be substituted.

(2) in sub-section (4), in clause (i), for the word "council", the word "commissioner" shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Development Permission Management System (DPMS) portal is a gateway for issue of permissions for Buildings, Layouts, Subdivision and Amalgamation of plots/sites. Government have initiated the process of Information and Communication Technology Solution for cloud based online Development Permission Management System(DPMS). This initiative is hassle free, efficient and transparent and citizen friendly service to render (24x7) online service to the citizens of Andhra Pradesh. Basically this initiative was developed to ease the citizen services in granting permissions for buildings and development of layouts for Residential, commercial,, industrial purpose for an orderly development of the cities and towns. Usually in Urban Local Bodies, whenever a proposal for development of a layout is received from the applicant, the Commissioner of Municipality concerned, after verification of the layout proposal according to the norms, forward to the Director of Town & Country Planning for his technical remarks and recommendations. Soon after receipt of the technical remarks and recommendations from the Director of Town & Country Planning, the Commissioner will prepare a preamble and place before the Council for its decision/approval in terms of section 185 (3) of the Andhra Pradesh Municipalities Act, 1965. The Council will take a decision/approval in the matter. This practice is in vogue in all Municipalities in the State. But in respect of Municipal Corporations, the Commissioner is the competent authority for approval of Layouts under sections 388 to 391 of the Municipal Corporations, Act, 1955.

According to section 184 (4) (ii) of the Andhra Pradesh Municipalities Act, 1965, "All layouts indicating sub-divisions of land, however small they are, are approved by the council". But, as per the provisions made under the Municipal Corporations Act, 1955, the Executive Authority i.e., Commissioner is competent to approve layouts.

As part of ease of doing business to public with regard to layout permission through online i.e., APDPMS, Government have decided to make suitable amendments to the Andhra Pradesh Municipalities Act, 1965 empowering the "Commissioner" as layout approval/recommending authority in Municipalities on par with his counterpart in Municipal Corporation and also such approval shall be place before the Council for record.

This Bill seeks to give effect to the above decision.

**DR. P.NARAYANA**
MINISTER FOR MUNICIPAL ADMINISTRATION &
URBAN DEVELOPMENT,URBAN WATER SUPPLY
AND URBAN PLANNING.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2017, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DR. P.NARAYANA**
MINISTER FOR MUNICIPAL ADMINISTRATION &
URBAN DEVELOPMENT,URBAN WATER SUPPLY
AND URBAN PLANNING

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, నవంబరు 15వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 26వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పురపాలికల (సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లోని 184వ పరిచ్ఛేదములో,- 184వ పరిచ్ఛేదమునకు సవరణ. 1965లోని 6వ చట్టము.

(1) ఉపపరిచ్ఛేదము (1)లో "కౌన్సిలు" అను పదము ఎక్కడ వచ్చినను, "కమీషనరు" అను పదమును ఉంచవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (4)లో,-

(ఎ) ఖండము (ii)లో "కౌన్సిలు" అను పదమునకు బదులుగా "కమీషనరు" అను పదమును ఉంచవలెను.

(బి) ఖండము (iv) లోని ఉపఖండము (బి)లో "కౌన్సిలు" అను పదమునకు బదులుగా "కమీషనరు" అను పదమును ఉంచవలెను.

3. ప్రధాన చట్టము యొక్క 185వ పరిచ్ఛేదములో,- 185వ పరిచ్ఛేదమునకు సవరణ.

(1) ఉపపరిచ్ఛేదము (3)లో "కౌన్సిలు" అను పదమునకు బదులుగా "కమీషనరు" అను పదమును ఉంచవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (4)లోని ఖండము (i)లో "కౌన్సిలు" అను పదమునకు బదులుగా "కమీషనరు" అను పదమును ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

అభివృద్ధి అనుమతి నిర్వహణ వ్యవస్థ (డి.పి.ఎం.ఎస్) పోర్టల్ అనేది భవనములు, లేఅవుట్లు, ప్లాట్లు/స్థలములను ఉప విభాగం చేయుటకు మరియు కలుపుట కొరకు అనుమతులను జారీ చేయుటకై ఒక ముఖ ద్వారముగా ఉన్నది. ప్రభుత్వము, క్లౌడ్ ఆధారిత ఆన్‌లైన్ అభివృద్ధి అనుమతి నిర్వహణ వ్యవస్థ (డి.పి.ఎం.ఎస్) కొరకు సమాచార మరియు సాంకేతిక పరిజ్ఞాన సొల్యూషన్ ప్రక్రియను ప్రారంభించినది. ఆంధ్రప్రదేశ్ పౌరులకు ఆన్‌లైన్ సేవను (24×7) అందించడానికి ప్రారంభించిన ఈ చర్య సమస్యలులేని సమర్ధవంతమైన, పారదర్శకమైన మరియు పౌరులకు అనుకూలమైన సేవగానూ ఉన్నది. నగరములు మరియు పట్టణములు ఒక క్రమబద్ధముగా అభివృద్ధి చెందుటకుగాను, నివాస, వాణిజ్య, పారిశ్రామిక ప్రయోజనం నిమిత్తము భవనములు మరియు లేఅవుట్ల అభివృద్ధి కొరకు అనుమతులను మంజూరు చేయుటలో పౌర సేవలను సులభతరం చేయడానికై ప్రాథమికంగా ఈ చర్యను అభివృద్ధి చేయడమయినది. సాధారణముగా పట్టణ స్థానిక సంస్థలలో ఒక లేఅవుట్ అభివృద్ధి నిమిత్తము దరఖాస్తుదారు నుండి ప్రతిపాదన అందినపుడు సంబంధిత పురపాలిక కమీషనరు, ప్రమాణముల ప్రకారము లేఅవుట్ ప్రతిపాదనను పరిశీలించిన తరువాత సాంకేతిక రిమార్కులు మరియు సిఫారసుల కొరకు దానిని పట్టణ మరియు గ్రామ ప్రణాళిక డైరెక్టరుకు పంపించడం జరుగుతుంది. పట్టణ మరియు గ్రామ ప్రణాళిక డైరెక్టరు నుండి సాంకేతిక రిమార్కులు మరియు సిఫారసులు అందిన తరువాత కమీషనరు ఒక పీఠికను తయారుచేసి, ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లోని 185(3) పరిచ్ఛేదము ననుసరించి నిర్ణయము/ఆమోదము కొరకు దానిని కౌన్సిలు సమక్షములో ఉంచవలసి ఉంటుంది. సదరు విషయంలో కౌన్సిలు ఒక నిర్ణయము/ ఆమోదమును తీసుకోవడం జరుగుతుంది. ఈ పద్ధతి రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలో వాడుకలో ఉన్నది. కానీ మునిసిపల్ కార్పొరేషను విషయములో మునిసిపల్ కార్పొరేషన్ల చట్టము, 1955లోని 388 నుండి 391 పరిచ్ఛేదముల క్రింద లేఅవుట్లను ఆమోదించుటకు గాను కమీషనరు సమర్థ ప్రాధికారిగా ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లోని 184(4) (ii) పరిచ్ఛేదము ప్రకారము, "భూమి ఉప విభాగములను సూచించే అన్ని లేఅవుట్లు, అవి ఎంత చిన్నవి అయినా కౌన్సిలుచే ఆమోదించబడును". అయితే, పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955 క్రింద చేయబడిన నిబంధనల ప్రకారము లేఅవుట్లను ఆమోదించుటకు కార్యనిర్వాహక ప్రాధికారి అనగా కమీషనరు సమర్థులై ఉందురు.

ఆన్‌లైన్‌లో, అనగా ఏ.పి.డి.పి.ఎం.ఎస్ ద్వారా లేఅవుట్ అనుమతి నిచ్చే విషయంలో ప్రజలతో వ్యవహరించు తీరును సులభతరము చేయుటలో భాగంగా పురపాలక కార్పొరేషనులోని తన సాటి అధికారి "కమీషనరు"ను పురపాలికలలో లేఅవుట్‌ను ఆమోదించు/సిఫారసుచేయు ప్రాధికారిగాను మరియు అట్టి ఆమోదమును రికార్డు కొరకు కౌన్సిలు సమక్షములో ఉంచుటకు కూడా అధికారమునిస్తూ ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965నకు తగిన సవరణలు చేయుటకు ప్రభుత్వము నిర్ణయించినది.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

**డా॥ పి. నారాయణ,**
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా, పట్టణ ప్రణాళిక
మరియు పట్టణ గృహనిర్మాణ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పురపాలికల (సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా॥ పి. నారాయణ,
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా, పట్టణ ప్రణాళిక
మరియు పట్టణ గృహనిర్మాణ శాఖ మంత్రి.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).